# అందరూ అందరో

గజ్జల వెంకటకృష్ణారెడ్డి

హలో... హలో... ఫోన్ వుందన్న మాటే గాని. అరిచి అరిచి గొంతరిగిపోతుంది. టెలిఫోన్ డిపార్టుమెంటు పుణ్యమా అని గొంతు మూగబోయేట్టుంది. ఆఖరికి అందరి బ్రతుకులు ఆదివారం మధ్యాహ్నం వార్తలే... గొణుక్కుంటున్నాడు గురునాధం.

ఐదు నిమిషాలాగి. ఆ! హలో అంటూ అవతలివైపు కంఠస్వరం పలికింది.

ఏంటయ్యా బాబు ఐదు నిమిషాల నుండి అరిచి చస్తున్నా పలకవే పలకవే...! ఫోనెత్తి నిద్రపోతున్నావా! కోపంగా అన్నాడు గురునాధం.

ఆ! ఏంలేదయ్యా. అలా ఫోనెత్తాను... ఇలా మా ఆవిడ గదిలోకొచ్చింది. రాత్రికి ఏం కూర చెయ్యాలో ఎలా చెయ్యాలో. చెప్తున్నా.

అంతా పచ్చి అబద్దం. నాకొక్క మాటన్న వినిపించలేదు. చెయ్యిగాని అడ్డం పెట్టావా? ఆవేశంగా అరిచాడు గురునాధం.

ఏదీ అడ్డం పెట్టలేదయ్య బాబు.

మరైతే ఎలా మాట్లాడుకున్నారు?

మామూలుగానే మాట్లాడుకున్నాం.

పచ్చి అబద్ధక పెదాలు కదిలిన శబ్దం కూడ వినపడలేదు.

నిజం చెబితే నమ్మవయ్య గురునాధం.

బాబోయ్ నాకు బ్రహ్మ చెముడొచ్చేసింది. ఇప్పుడే నా చెవి, ముక్కు, గొంతు ఆసుపత్రికి వెళ్తానంటు ఫోన్ పెట్టబోయిన గురునాధం, ఒక్క క్షణం ఆలోచించి, అమ్మో! అప్పారావు నీ సంగతి నాకు తెలియదు. నీ వెధవ్వేషాల వల్లే నా ఫోన్ బిల్లు విపరీతంగా పెరిగిపోతుంది. అసలే కొత్త రూల్సు వచ్చాయి. బాబోయ్ ప్రతి ఐదు నిమిషాలకో కాల్ ఛార్జీలు విధిస్తున్నారు. కంగారుగా ఆలోచనల్లో పడ్డాడు గురునాధం.

అక్కడ అప్పారావు ఆనందంగా భార్యతో మాట్లాడుతున్నాడు.

గురునాధం తేరుకుని హలో... అప్పారావు నీ మూలాన ప్రతిసారి అరగంట వృథా అవుతుంది. అంటే ప్రతిసారి ఆరు కాల్స్... రోజుకు నీకు రెండుసార్లు ఫోన్ వేస్తున్నాను. అంటే పన్నెండు కాల్స్. వారానికి ఎనభై నాలుగు, నెలకు మూడొందల ముప్పై ఆరు కాల్స్. పదినిమిషాలు గడిచాయని గమనించిన గురునాధం గుండెలో రైళ్ళు పరుగెడ్తున్నాయి.

హలో... అప్పారావు... హలో... మళ్ళీ అవతలివైపు నిశ్శబ్దం . ఏమైంది వీడికి మరో ఐదు నిమిషాలు గడిచాయి. బాబోయ్ మరో కాల్.

గురునాధం గుండె వేగం పుంజుకుంది. హలో... అప్పారావు మాట్లాడి చావవయ్య.

"..."

ఫోన్ పెట్టేద్దామనుకున్నాడు. కాని ఏం లాభం. మళ్ళీ వేస్తే ఎంగేజ్ వస్తుంది. అయినా వాడు దొరకడం కష్టం అని అనుకుంటున్న గురునాధం, భార్య కాంతాన్ని చూసి కంగారు పడ్తూ హలో... అప్పారావు హలో... అంటున్నాడు.

అలా పట్టుకునే నిల్చుంటారా లేక పెట్టేదేమైనా ఉందా (పెట్టేస్తారా) కోపంగా అంది కాంతం.

ఇదిగో ఇప్పుడే పెట్టేస్తా... వినయంగా గురునాధం.

అబ్బ త్వరగా పెట్టండి. అవతల మహిళా మండలి వాళ్ళు నా కాల్స్‌కోసం వేచి ఉంటారు.

అమ్మో! కొంచం ఆగు కాంతం. నువ్వు ఎత్తావంటే ఫోన్ త్వరగా పెట్టవు. గొణుక్కుంటూ ఈ అప్పారావుగాడి సంగతి తేల్చేసి, ఇదిగో ఇప్పుడే పెట్టేస్తా చెప్పాడు గురునాధం.

హలో....హలో... హలో... ఆవేశంగా అరుస్తున్నాడు గురునాధం.

ఆ! హలో... అవతల అప్పారావు హలోని సాఫీగా సాగదీస్తున్నాడు. దిక్కుమాలిన ఫోన్లు వాడు మాట్లాడితే నాకు వినిపించదు నేను మాట్లాడితే వాడికి వినిపించదు. టెలిఫోన్ డిపార్టుమెంట్ వాళ్ళకి ప్రజలపై ఎప్పటికి దయకలుగుతుందో? హతవిధి! గొణుక్కుంటున్నాడు గురునాధం. ఈ అప్పారావు వెధవ ఫోన్ వేస్తానంటాడేగాని ఒక్కసారి చెయ్యడు. అయినా వాడికేం పట్టిందని వేస్తాడు. అంతా నా ఖర్మ.

గురునాధం ఆలోచనల ఛేదిస్తూ మళ్ళీ హలో అంటూ గూడ్స్ బండిలాంటి కూత, అవతలివైపు నుండి. ఆ! అప్పారావు ఎప్పుడిస్తావ్.

అవతలివైపు నిశ్శబ్దం. అయ్యో! అప్పుడే ఇరవై నిమిషాలైంది అంటే నాలుగు కాల్స్!

ఇంకా ఎప్పుడు పెడ్తారండి మళ్ళీ భార్య కాంతం కేక. ఆ! ఒక్క నిమిషం ఓపిక పట్టు కాంతం పెట్టేస్తా...

ఏం పెట్టడమో ఏమో. మీరు ఈరోజు పెట్టేట్టు లేరు. విసుక్కుంది కాంతం.

భార్య వ్యంగానికి మదిలో మండింది గురునాధంకు. నే అప్పావు గాడికి ఫోన్ చెయ్యడం. ఇక్కడ కాంతం త్వరగా పెట్టండి అంటూ వెంటపడ్డం. ఆ అప్పారావుగాడు ఐదు నిమిషాలకోసారి హలో... అంటూ రైలు కూతలా మొదలెట్టి అంతలోనే ఎవ్వరో గొంతును నమిలినట్టు ఆకూత క్షీణించిపోవడం రోజూ మామూలే. మళ్ళీ ఆలోచనా తరంగాలు అమ్మో కాల్సు!...

హలో... అప్పారావు.

ఆ! చెప్పవయ్య గురునాధం త్వరగా చెప్పు. అవతల నాకు అర్జంటు పనుంది. ఇలా ఎంతసేపని పట్టుకోను... త్వరగా చెప్పు.

అప్పారావు బాగుందయ్య నీవరస... నే హలో అనగానే మీ ఆవిడ గదిలోకి రావడం నువ్వామెతో కూరలేమొండాలో ఎలా వండాలో వివరించడం. ప్రొద్దుట వేస్తే రాత్రికి చెయ్యమంటావ్. రాత్రికి వేస్తే ప్రొద్దుట చెయ్యమంటావ్. ఇలా రోజుకు రెండు సార్లు వేస్తే నాకు ఆయసం వస్తుందయ్య.

నన్నేం చెయ్యమంటావయ్య గురునాధం. మా ఆవిడ గదిలోకొచ్చే టైంకి ఫోన్ వేస్తావ్. తప్పు నీదయ్య!... అన్నాడు అప్పారావు.

మీ ఆవిడ గదిలోకి రావడం నాకెలా తెలుస్తుంది. విసుక్కున్నాడు గురునాధం.


ఏమండి. ఇంకా ఎప్పుడు పెడ్తారు. అవతల వాళ్ళు నాకోసం ఎంతసేపని కాచుకూర్చుంటారు కోపంగా కాంతం.

ఇదిగో పెట్టేస్తున్నా కాంతం....

ఆ! ఊరిస్తారేగాని మీరెప్పుడు పెడ్తారో నే వాళ్ళకెప్పుడు చెయ్యాలో... నిట్టూర్చింది కాంతం.

ఎంతసేపయ్య బాబు త్వరగా చెప్పు గదమాయిస్తున్నాడు అప్పారావు.

"అమ్మ దొంగ వెధవా" మనసులో అను




కుని, ఏంటయ్యా అప్పారావు ఏమి తెలియనట్టు అడుగుతావేం. నా పదివేల సంగతి వెంటనే తేల్చు. ఇంకా ఎన్నాళ్ళిల వ్యవహారం సాగదీస్తావు. నువ్విస్తానన్న ముష్టి మూడొందల వడ్డీ ఫోన్ బిల్లుకు సరిపోవడం లేదు. అమ్మో! కాల్స్ పెరిగి పోతున్నాయి భయం వేసింది గురునాథానికి.

ఏ కాలయ్యా, కుడికాల ఎడంకాల అమాయ కంగా అడిగాడు అప్పారావు.

ఆ! వోద్యానికేంగాని ఫోన్ కాల్స్ అయ్యా అప్పారావు.

ఓహో.. అయినా నాకు తెలియకడుగు తాను. మనం సరదగా మాట్లాడుకోవడం ఈ టెలిఫోన్ వాళ్ళు సహించలేకపోతున్నారయ్యా అందుకే కాబోలు ఐదు నిమిషాలకో కాలంటు న్నారు.

ఏం చేసెదయ్యా అప్పారావు. నీ దగ్గరికి బస్సులో వద్దామంటే బస్సు చార్జీలు పెంచేశారు. పైగా ఐకమత్యమే బలం అంటూ అన్ని బస్సులు కలిసి వెళ్ళిపోతాయి. మన నాయకులు పాటిస్తే ఎంత బాగుండేదో...!

మళ్ళీ గంట తరువాత గానీ వాటి ఐక మత్యాన్ని నిరూపించవు. అందుకే ఫోన్ నయమ నుకుంటే ఇక కొత్తగా వచ్చిన గవర్నమెంటు రూల్సు ఐదు నిమిషాలకోటి చొప్పున పెంచే శాయి కాల్స్. ఎంటోనయ్యా అప్పారావు! ముం దుకెళితే నుయ్యి వెనక్కెళితె గొయ్యి. నిట్టూ ర్చాడు గురునాథం.

మళ్ళీ మాటలు మొదలెట్టాడు అప్పారావు. ఏకాభిప్రాయంతో ఒకరి తరువాత వొకరు గవర్న మెంటును దూషిస్తూనే ఉన్నారు.

టంగు... టంగు... మంటు గోడగడియా రం మోతకు సంభాషణ నుండి సడన్‌గా తేరు కుని. అమ్మో అర్ధగంట అంటే ఆరు కాల్స్. అంతట కాలిపోతుంది గురునాథానికి. పళ్ళు బిగపట్టి ఒరేయ్ అప్పారావు ఈ సొల్లు కబుర్లకేం గాని ముందు డబ్బెప్పుడడిస్తావో చెప్పు.

ఆ! ఇచ్చేస్తానయ్యా.

అసలిస్తే చాలు వడ్డీ వదిలేస్తా మర్యాదగా అన్నాడు గురునాథం. మనసులో మాత్రం వడ్డీ డబ్బులకన్నా నా ఫోన్ బిల్లే ఎక్కువ అను కున్నాడు.

ఇంట్రస్టు ఫ్రీ లోన్‌గదా కొంచం సాఫీగా ఇస్తానయ్యా అన్నాడు అప్పారావు.

అమ్మో! అమ్మో! నీడిని ఐ.యం.ఎఫ్. లోన్‌కి పంపిస్తే వాళ్ళకే షరతులు విధించేట్టు న్నాడు. అది కాదయ్యా అప్పారావు మా అమ్మా యి పెళ్ళి కుదిరింది. నీకు చేతులు జోడి స్తానయ్యా వెంటనే డబ్బు ఇవ్వావంటే గతంలో మవ్విచ్చిన కాస్త వడ్డీ తిరిగి ఇచ్చేస్తానయ్యా ప్రాధేయ పడ్డాడు గురునాథం.

అప్పారావు ముఖం విప్పారింది: ఐడియా తట్టిందతనికి ఇంకొన్నాళ్ళు ఇలాగే చేస్తే టెలి. ఫోన్ బిల్లు భయానికి అసలు మొత్తం వదిలేస్తాడు గురునాథం. ఆహా!... అనుకున్నాడు అప్పా రావు.

హలో ఎప్పుడిస్తావయ్యా అప్పారావు,

ఇచ్చేస్తానయ్యా గురునాథం. సాయంత్రం ఓసారి ఫోన్ చెయ్యి అంటూ ఫోన్ పెట్టేశాడు అప్పా రావు.

నోరెళ్ళబెట్టాడు గురునాథం.

అబ్బ ఇప్పటికి పెట్టారా అంటు ఫోన్ ఎత్తిం ది కాంతం.

ఇక మొదలయ్యాయి మహిళామండలి మీ టింగు విశేషాలు.

పాపం గురునాథం బలియైపోతున్నాడు. కొడుకు కూతురు ఇదే వరసా! అందరూ అందరే!